ఉచిత ఎన్ఎంఎంఎస్ మెటీరియల్స్ పంపిణీ

ఎదులాపురం, నవంబర్ 5 : రణదివ్యనగర్ జడ్పీఎస్ఎస్, అంకోలిలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో యూత్ ఫర్ సేవా వారి సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎన్ఎంఎంఎస్ మెటీరియల్స్ పంపిణీ చేశారు.. కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బేరా దేవన్న , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాల లైబ్రరీకి పుస్తకాలు అందజేత

ఎదులాపురం, నవంబర్ 5 : ఆదిలాబాద్లోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పోస్టల్ డిపార్ట్మెంట్ వారు కళాశాల లైబ్రరీకి ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం, పోస్టల్ సూపరింటెండెంట్ సిద్ధార్థ్, హెడ్ పోస్ట్ మాస్టర్ గంగాధర్, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ ఉత్తమ్, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ కోటయ్య, వైస్ ప్రిన్సిపాల్ గణపతి రఘు, పోస్టల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎదులాపురం, నవంబర్ 5 : ఆదిలాబాద్ జిల్లా క్రాంతి కారి హమాల్ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంగళవారం ఆదిలాబాద్లోని ఎలక్ట్రానిక్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గం సభ్యులను ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎస్ శాలిక్రావ్, ఉపాధ్యక్షుడిగా అడె విఠల్, కార్యదర్శిగా ఎల్లుల సంతోష్ కుమార్, సంఘం డైరెక్టర్లు షేక్ శైజాద్ హుస్సేన్, షేక్ రసూల్, జాడే సీతారాం, ముజాహిద్ఖాన్ను ఎన్నుకున్నారు.

బోథ్లో 8719 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోళ్లు

బోథ్, నవంబర్ 5 : బోథ్ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్,సహకార సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరకు 8719 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు చేసినట్లు కేంద్రం ఇన్చార్జి, సొసైటీ సీఈవో గోలి స్వామి తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన 541 మంది రైతుల నుంచి 17,439 బ్యాగులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. మద్దతు ధర క్వింటాల్కు రూ.4892 చెల్లిస్తున్నామని తెలిపారు.

బడి పిల్లలకు మినరల్ వాటర్ పంపిణీ

ఇచ్చోడ, నవంబర్ 5: ఇచ్చోడలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సురక్షిత తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న జై హనుమాన్ మినరల్ వాటర్ యజమాని గంగాధర్ మంగళవారం నుంచి ప్రతి రోజూ ఉచితంగా మినర్ వాటర్ పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారు. విద్యార్థులకు తాగునీరు సమస్యను పరిష్కరించినందుకు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బాబులాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయం తనిఖీ

తలమడుగు, నవంబర్ 5 : మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అనంతరం సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట సీఈవో శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి ప్రమోద్ రెడ్డి ఉన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

బేల, నవంబర్ 5 : జైనథ్ సబ్ మార్కెట్ యార్డులోని ఆశాపుర జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో బుధవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు సీపీవో సుధీర్, మార్కెట్ సెక్రటరీ మధుకర్ తెలిపారు. బేల మండల రైతులు నాణ్యమైన పత్తిని 12 శాతం తేమ ఉండేలా చూసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని తెలిపారు.

దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఎదులాపురం, నవంబర్ 5 : మున్సిపల్ పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో దివ్యాంగులకు ఉపాధి కల్పించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బావునే నగేశ్ పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం ఆదిలాబాద్లో మున్సిపల్ కమిషనర్ సీపీఎన్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్తగా దివ్యాంగులకు ఎస్హెచ్సీ గ్రూపులు నిర్మించి వారికి రుణాలు ఇచ్చే విధంగా చూడాలన్నారు. దుకాణాల్లో దివ్యాంగులకు 5 శాతం కేటాయించాలని కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి నానయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ హంజ, సయ్యద్ మెహరాజ్, మహేందర్ ఉన్నారు.

అఖిల భారతీయ బంజారా సేవా సంఘం కమిటీ ఎన్నిక

బేల, నవంబర్ 5 : సైదుపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిల భారతీయ బంజారా సేవా సంఘం మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా రాథోడ్ రోహిదాస్, ఉపాధ్యక్షుడిగా రాథోడ్ మహదేవ్, ప్రధాన కార్యదర్శిగా రాథోడ్ సుధాకర్, కార్యదర్శిగా రాథోడ్ రోహిదాస్, కోశాధికారిగా చౌహాన్ అంకుష్, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జాదవ్ రోహిదాస్, రాథోడ్ రమేశ్, రాథోడ్ గణపతి, వినోద్, దినేశ్, చరణ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రానికి స్థలం ఇప్పించాలి

సోన్, నవంబర్ 5: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో ధాన్యం అరబోసుకునేందుకు, కొనుగోలు కేంద్రానికి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ఇప్పించాలని మంగళవారం గ్రామస్తులు, రైతులు నిర్మల్లో కలెక్టర్ అభిలాష అభినవ్కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ వీడీసీ సభ్యులు, రైతులు ఉన్నారు.

బ్యాంకు మేనేజర్కు సన్మానం

సోన్, నవంబర్ 5: నిర్మల్లోని మంజులాపూర్లో గల కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ శిరీష్గౌడ్ను మంజులాపూర్, బన్సపల్లి పీఏసీఎస్ చైర్మన్లు కృష్ణప్రసాద్రెడ్డి, రమణ రెడ్డి శాలువాతో సన్మానించారు. లక్ష్మణచాంద మండలం నుంచి బదిలీపై మేనేజర్ శిరీష్గౌడ్ ఇక్కడికి వచ్చారు.

ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధం

సోన్, నవంబర్ 5 : పాక్పట్ల గ్రామానికి చెందిన కృష్ణ మూర్తియాదవ్ రెండు సంవత్సరాల క్రితం ఎలక్ట్రిక్ బైక్ను కొనుగోలు చేశాడు. ఎప్పటిలాగే మంగళవారం స్కూటీని తన ఇంటి ముందు పార్క్ చేసి ఉంచగా ఒక్కసారిగా శబ్దం వచ్చి దగ్ధమైంది.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, టాటా ఇటాచీ పట్టివేత

ఖానాపూర్ టౌన్, నవంబర్ 5 : ఖానాపూర్లోని తిమ్మాపూర్ శివారులో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక టాటా ఇటాచీని పట్టుకున్నట్లు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్లకు ఎలాంటి నంబర్ ప్లేట్లు లేకపోవడంతో ఇసుక తరలిస్తున్న వాహనాలకు ఇసుక తరలింపు అనుమతి ఉందో లేదోనని విచారణ జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు. పట్టుకున్న వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.

ఆయిల్ పామ్ తోటల క్షేత్ర సందర్శన

లోకేశ్వరం, నవంబర్ 5 : అబ్దుల్లాపూర్, జోహర్పూర్, వట్టోలి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను మంగళవారం ఫ్రీయూనిక్ ఇండియా ఆయిల్ పామ్ పంటల నిర్వహణ అధికారి కరుణాకర్ రెడ్డి సందర్శించారు. పామాయిల్లో వచ్చే సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఆయన వెంట భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ శేఖర్, రైతులు, ఆయిల్ పామ్ మండల క్లస్టర్ అధికారి సంతోష్ ఉన్నారు.

పంపిణీకి నోచుకొని బతుకమ్మ చీరలు

వసుంధర మండల కార్యాలయంలో నిల్వ చేసిన బతుకమ్మ చీరలు

తలమడుగు మండలానికి దీపావళి పండుగ ముందు 11,800 బతుకమ్మ చీరలు వచ్చినప్పటికీ వాటిని పంపిణీ చేయడంలో అధికారులు పట్టించుకోవడం లేదు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఒకటి చొప్పున, 18 సంవత్సరాలు నిండిన ఆదివాసీ మహిళలకు రెండు చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో చీరలు ఎలకల పాలు కావడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి చీరలను త్వరగా పంపిణీ చేయాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

-తలమడుగు, నవంబర్ 5

నీటి వృథాకు చర్యలు

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి అడ్డుకట్ట వేసిన సిబ్బంది

దస్తురాబాద్లో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో వృథాగా తాగునీరు ఇటీవల నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి మంగళవారం అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ పైపులైన్కు మరమ్మతులు చేపట్టి లీకేజీకి అడ్డుకట్ట వేశారు. పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, నర్సయ్య ఉన్నారు.

-దస్తురాబాద్, నవంబర్ 5

రైతులకు తేమ తంటాలు

మిత్తల్ జిన్నింగ్ మిల్లులో పత్తి పంటను ఆరబెడుతున్న రైతు జాదవ్ పరశురాం

ఇంద్రవెల్లి, నవంబర్ 5: పత్తి పంటతో పాటు మొక్కజోన్న, సోయాబీన్ పంటల్లో అధికంగా తేమ శాతం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం డోంగర్గాం గ్రామానికి చెందిన రైతులు జాదవ్ పరశురాం, కోవ రమేశ్ పత్తి పంట విక్రయించడానికి మండల కేంద్రంలోని మిత్తల్ జిన్నింగ్ మిల్లులోని సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. సీసీఐ అధికారులు పత్తి పంటలో తేమ శాతాన్ని పరిక్షించడంతో 16 నుంచి 18 శాతంకు చూపడంతో కొనుగోలు చేయలేదు. డోంగర్గాం గ్రామానికి చెందిన జాదవ్ పరశురాం 25క్వింటాళ్లు, కోవ రమేశ్ కూడా విక్రయించడానికి తీసువచ్చిన పత్తి పంటను మిత్తల్ జిన్నింగ్ మిల్లులోనే ఆరబెట్టారు. తేమశాతం 12శాతం చూపుతేనే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తామని చెప్పడం జరిగిందని రైతులు పేర్కొన్నారు.

పంట సర్వే నుంచి మహిళ ఉద్యోగులను మినహాయించాలి

నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఏఈవోలు

దస్తురాబాద్(కడెం), నవంబర్ 5 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే పథకం నుంచి మహిళ ఉద్యోగులను మినహాయించాలని ఏఈవోలు డిమాండ్ చేశారు. మంగళవారం కడెంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో మహిళ ఏఈవోలు నిరసన వ్యక్తం చేశారు. మహిళ ఉద్యోగులకు పురుష ఏఈవోలు మద్దతు పలికి నిరసనను వ్యక్తం చేశారు. మహిళ అధికారులు భారీ నిర్జన ప్రదేశాలలో ఒంటరిగా తిరగడం వలన తమ ప్రాణాలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, భద్రత దృష్ట్యా డిజిటల్ పంట సర్వే చేయడానికి తాము భయపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే సర్వే చేయడానికి అధిక మొత్తంలో సిబ్బంది అవసరం ఉంటుందని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించక పోగా కక్ష పూరితంగా 58 మంది ఏఈవోలను సస్పెండ్ చేశారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చర్చల పేరిట కాలయాపన చేయకుండా బేషరతుగా సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని ఏర్పాటు చేస్తే సర్వే చేయడానికి సిద్ధంగా ఉన్నామని, డిజిటల్ సర్వే నుంచి మహిళ ఏఈవోలను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కులగణన సర్వేలో విశ్వబ్రాహ్మణులుగానే నమోదు చేసుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 5 : ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేలో విశ్వ బ్రాహ్మణ కులం పేరు చేర్చి ఒక కోడ్ను కేటాయించాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సామన్పల్లి నర్సింహులు కోరారు. ఆదిలాబాద్లోని ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలో విశ్వబ్రాహ్మణ కులస్తులు తమ కులాలను వేర్వేరుగా కాకుండా విశ్వబ్రాహ్మణులుగానే నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో కార్యదర్శి మీసాల స్వామి, పట్టణాధ్యక్షుడు పీ హన్మాండ్లు, కోశాధికారి ఉదారి శ్రీనివాస్, కార్యదర్శి వెంకటస్వామి పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన కలప పట్టివేత

ఇచ్చోడ, నవంబర్ 5 : అక్రమంగా నిల్వ చేసిన కలపను పట్టుకున్నట్లు ఇచ్చోడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పుండలిక్ తెలిపారు. మంగళవారం గుండి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఓ పంట చేనులో రూ.15 వేల విలువ చేసే అక్రమ కలపను నిల్వ చేశారు. సమాచారం మేరకు అధికారులు తనిఖీలు చేపట్టి కలపను పట్టుకున్నారు. కార్యక్రమంలో మాన్కాపూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నౌసిలాల్, వివేక్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

ఉట్నూర్, నవంబర్ 5: విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ర్యాలీ తీసి ఐటీడీఏ ఏవో దామోదర స్వామికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో శ్యాం, క్రాంతి, భూమన్న, సాజీద్, వెంకటేశ్, శ్రీకాంత్, దినేశ్ పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు పూర్తి

నిర్మల్ చైన్గేట్, నవంబర్ 5 : సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే నిర్వహణకై 637 మంది ఎన్జీటీ ఉపాధ్యాయులతో సహా మొత్తం 1914 మంది ఎన్యుమరేటర్లతో కూడిన బృందాలు 396 గ్రామ పంచాయతీల ఆవాసాలలోని ప్రతి ఇంటిని సర్వే చేయడం జరుగుతుందన్నారు. 1812 ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించడానికి 191 మంది సూపర్వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

సుద్దవాగులో పడి యువకుడి ఆత్మహత్య

నర్సాపూర్(జీ), నవంబర్ 5 : అర్లి గ్రామ శివారులోని సుద్దవాగులో పడి యువకుడి ఆత్మహత్య ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని రాంనగర్కు చెందిన దొడర్నే దినేశ్ (22) శనివారం తన భార్యతో బూర్గుపల్లిలో మేనమామ ఇంటికి వచ్చారు. సోమవారం సాయంత్రం దినేశ్ బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బైక్పై వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హన్మండ్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం అర్లి గ్రామ శివారులో సుద్దవాగుపై తన బైక్ ఉండడంతో గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా మృతదేహం లభించింది. మృతుడు మద్యానికి బానిసై మద్యం మత్తులో సోమవారం రాత్రి సుద్దవాగులోకి దూకి మరణించాడని బావమరిది సూర్యవంశీ సిద్ధాంత్ తెలిపారు.

సమగ్ర సర్వేను పక్కగా చేపట్టాలి

ముథోల్, నవంబర్ 5 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల సర్వే సమగ్రంగా చేపట్టాలని మండల నోడల్ అధికారి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ముథోల్లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్జీటీ టీచర్లు పంచాయతీ సెక్రటరీలు ఐకేపీ సిబ్బందికి ఇంటింటా కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

ఆటో, ద్విచక్రవాహనం ఢీ : మహిళ మృతి

ఎదులాపురం, నవంబర్ 5 : ఆదిలాబాద్లోని బంగారిగూడ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఆటోలో డ్రైవర్తో సహా ప్రయాణిస్తున్న ఐదుగురిలో దాసరి అనిత(48) అక్కడికక్కడే మృతి చెందింది. ద్విచక్రవాహనదారుడు సభాడే అమర్(20)కు గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయాలైన అమర్ను రిమ్స్కు తరలించారు. మృతురాలి కొడుకు దాసరి ఆకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ ముజాహిద్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఎదులాపురం, నవంబర్ 5 : ఆదిలాబాద్లోని తిరుపెల్లి వద్ద మంగళవారం టూటౌన్ సీఐ కరుణాకర్ రావ్, ఐడీ పార్టీ నరేశ్, క్రాంతి, నరేందర్ గోపాల్, సంజు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ఆదిలాబాద్ వైపునకు వస్తున్న మాక్స్ బొలెరో వాహనం తనిఖీ చేయగా అందులో 35 క్వింటాళ్ల 50 కేజీల రేషన్ బియ్యం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ కట్లే సాయికుమార్తో పాటు బియ్యాన్ని తీసుకెళ్తున్న షేక్ మోహినుద్దీన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్కు చెందిన ఎండీ ముజాహిద్ ఇచ్చోడకు చెందిన లకే కైలాష్కు అమ్ముతున్నారని తెలిపారని సీఐ పేర్కొన్నారు. ఈ విషయాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు తెలియజేయడంతో వీటి విలువ రూ.70 వేలు ఉంటుందని తెలిపారు.

ప్రాణాలు కాపాడిన పోలీసులు

ఇచ్చోడ, నవంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి మంగళవారం సాయంత్రం తన భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్నానని తెలిపాడు. అతని భార్య హుటాహుటిన పోలీస్ స్టేషన్కు చేరుకొని విషయాన్ని ఎస్ఐ తిరుపతికి తెలిపింది. సదరు వ్యక్తి ఫోన్ లొకేషన్ ఆధారంగా వెళ్లి పోలీసులు ప్రాణాలు కాపాడారు. కౌన్సెలింగ్ నిర్వహించి అతడిని కుటుంబీకులకు అప్పగించారు. సదరు వ్యక్తి భార్య పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది. ఎలాంటి సమస్య ఉన్న ఆత్మహత్య పరిష్కారం కాదని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తలమడుగు, నవంబర్ 5 : తలమడుగు మండలం కుచులాపుర్ రోడ్డు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సచిన్(39) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని కిన్వట్లో పనులు ముగించుకొని సెంట్రింగ్ సామగ్రితో ఆదిలాబాద్ వైపు మాక్స్ పికప్ వాహనం వస్తున్న క్రమంలో అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు రిమ్స్కు తరలించారు. ఘటన స్థలానికి ఎస్ఐ అంజమ్మ చేరుకొని ప్రమాద తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ముథోల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, నవంబర్ 5 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముథోల్తో పాటు చించాల, వెంకటాపూర్, బోరిగాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, తహసీల్దార్ శ్రీకాంత్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, నవంబర్ 5: చామన్పల్లి గ్రామంలో వీడీసీ సభ్యులు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడిగెల గంగాధర్, నాయకులు సురేశ్, గంగారెడ్డి, సాగర్ రెడ్డి, వినోద్, మధు, ఏనుగు ప్రసాద్, కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్ (జీ), నవంబర్, 5 : రాంపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి నవనీత్ కుమార్, ఏఈవో భాగ్యలక్ష్మి, కేంద్రం నిర్వాహకుడు రవి, వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

దస్తురాబాద్, నవంబర్ 5 : ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక, విద్యా, కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డీఎల్పీవో రమేశ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుంటాల, నవంబర్ 5 : నేటి నుంచి ప్రారంభం కానున్న సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో లింబాద్రి అన్నారు. మంగళవారం సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో రహీం, ఎంఈవో ముత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సర్వే: ఇవి దగ్గర ఉంచుకోవాలి

తాంసి, నవంబర్ 5 : మండల వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే బుధవారం నుంచి ప్రారంభం కానుంది. 56 ప్రధాన, 19 అనుబంధ కలిపి మొత్తం 75 ప్రశ్నలుంటాయి. కుటుంబ సభ్యులు ఆధార్ కార్డులు, రైతులైతే అదనంగా ధరణి పాసు పుస్తకాలు, రేషన్ కార్డు దగ్గర పెట్టుకుంటే ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు సర్వే సులువుగా పూర్తవుతుంది. సర్వే సందర్భంగా ఎలాంటి ఫొటోలు తీయరు. ఒరిజినల్స్, జిరాక్స్ పత్రాలను అసలే తీసుకోరు. సమగ్ర సర్వేలో ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారని తహసీల్దార్ లక్ష్మి తెలిపారు. ఎన్యూమరేటర్లు సర్వేకి వచ్చేటప్పుడు ముందస్తుగా సమాచారం ఇస్తారు. ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

తలమడుగు, నవంబర్ 5 : మండలంలో బుధవారం నుంచి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడం జరుగుతుందని మండలాభివృద్ధి అధికారి చంద్రశేఖర్ తెలిపారు. దీనిలో భాగంగా ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటికి వెళ్లడం జరుగుతుందని, కుటుంబ యజమానులు అందరు తమ పేర్లను నమోదు చేసుకొని పూర్తి వివరాలు తెలపాలని కోరారు.

రైతు భరోసా తక్షణం అందించాలి

తాంసి(భీంపూర్), నవంబర్ 5: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం రెండు విడుతల రైతు భరోసా ఖాతాల్లో జమ చేయాలని అఖిల పక్ష రైతు సంఘం ప్రతినిధి బండి దత్తాత్రి డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో భీంపూర్లో సర్కార్ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. పత్తి కొనుగోళ్లలో తేమశాతం మినహాయించాలని, మద్దతు ధర పెంచాలని బీఆర్ఎస్ రైతు విభాగం ప్రతినిధి రోకండ్ల రమేశ్ కోరారు. తర్వాత తహసీల్దార్ నలందప్రియాకు వినతిప్రతం అందజేశారు. అలాగే తాంసిలోని తహసీల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగయ్య, నరేందర్, గోవర్ధన్ యాదవ్, రవీందర్, లింబాజీ, ఉత్తమ్ పాల్గొన్నారు.

దవాఖాన తనిఖీ చేసి.. వైద్యం అందించి

తాంసి, నవంబర్ 5: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని డీఎంహెచ్వో రాథోడ్ నరేందర్ అన్నారు. మంగళవారం తాంసిలోని పీహెచ్సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తనిఖీ చేసే సమయంలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి స్వయంగా పరిశీలించి తగు చికిత్స అందించారు.